జర్నలిస్ట్ వార్త

RNI NO :Title-Code :-TELTEL02102

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, | శనివారం 30-12-2023 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 06 | పేజీలు : 4 | వెల : 5-00


# వేగంగా వ్యాపిస్తున్న కొత్త కోవిడ్ వేరియంట్

## కేరళలో జేఎన్1తీవ్ర వ్యాప్తి



న్యూఢిల్లీ,డిసెంబర్ 29 **జర్నలిస్ట్ వార్త** మరోమారు కరోనా మహమ్మారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పుడిప్పుడే వైరస్ భయం నుండి బయటపడిన ప్రపంచం కోలుకుంటుంది..ఈ క్రమంలోనే కోవిడ్ కొత్త రూపంలో కోవిడ్ కోరలు చాస్తుంది. కోవిడ్- 19 వైరస్ ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన జేఎన్1 విస్తృతంగా వ్యాపిస్తోంది. %జేఎన్% 1 అనేది శరీరంలో ఉన్న రోగనిరోధక శక్తిని సులభంగా అధిగమించి మనుషుల్లోకి ప్రవేశించగల, ఎఫెక్టీవ్ వైవిధ్యంగా చెబుతున్నారు నిపుణులు. అంటే ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి అతి తక్కువ సమయంలోనే చేరుతుంది. ఇప్పుడు కేరళలోనూ జేఎన్1 తీవ్ర పరిస్థితి నెలకొంది.

వరుస సెలవులు, వేడుకల సమయం కాబట్టి %జేఎన్%1 కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందని అందరూ ఆందోళన చెందుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో కోవిడ్ కేసుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కేరళలో పరిస్థితి కాస్త విపరీతంగా ఉందని చెప్పొచ్చు.

# 14 రాష్ట్రాల మీదుగా భారత్ న్యాయ యాత్ర

- 8న ఖరారుకానున్న రూట్ మ్యాప్





వివరాలు 3లో


# మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం బాధాకరం

- కాళేశ్వరం కంటే ప్రాణహిత-చేవెళ్ల ఉత్తమం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీరందించేలా డిజైన్
- మేడిగడ్డ కుంగినప్పటి నుంచి కేసీఆర్ స్పందించలేదు
- ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపడతాం
- నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించిన మంత్రులు





హైదరాబాద్,డిసెంబర్ 29 **జర్నలిస్ట్ వార్త** కాళేశ్వరం కంటే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఉత్తమమైనది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు తెలంగాణ మంత్రులు వెళ్లారు. ఈ సందర్భంగా నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీరందించేలా డిజైన్ చేశామని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు , పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోటమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. మేడిగడ్డ కుంగినప్పటి నుంచి కేసీఆర్ స్పందించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం బాధాకరమని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపడతామని అసెంబ్లీలో ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని 80 వేల కోట్ల నుంచి లక్షా యాభై వేల కోట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిందని గుర్తుచేశారు

. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ ఒకే విధానంతో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గతంలో రూ.38 వేల కోట్ల వ్యయంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి 16.40 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి నిర్ణయించామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లు వ్యయంతో 18 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి నిర్ణయించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంజినీర్ల సలహాలు కేసీఆర్ తీసుకున్నారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంజినీర్లుగా సలహాలు ఇవ్వాలి.. వినకపోతే సెలవు పెట్టి పోవాలని స్పష్టం చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుందన్నారు.

ఫామ్‌హౌస్‌కు తప్ప ఇతర పొలాలకు నీరు పోదన్నారు.ఇంత ఖర్చు చేసినా ఎంత ఆయకట్టుకు నీరు వెళ్తోందని కోమటిరెడ్డి నిలదీశారు. కాళేశ్వరం కోసం ఎంత విద్యుత్ వాడారు? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందన్నారు. రైతులకు స్పష్టమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని టీఎంసీల నీరు ఎత్తిపోశారు? అని మంత్రి శ్రీధర్‌బాబు నిలదీశారు.

# ఆరు గ్యారంటీల అమలు చేయలేక కొత్త డ్రామాలు



హైదరాబాద్:**జర్నలిస్ట్ వార్త**కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కౌంటర్ ఇచ్చారు. అన్ని అనుమతులు తీసుకున్నాకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినట్లు తెలిపారు.

అంచనాలు పెంచి కట్టారని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని.. పవర్ జనరేట్ ప్రాజెక్టులు, సబ్ స్టేషన్‌లు, లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం వల్లే అంచనా పెరిగిందని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద, 19, 20, 21 పిల్లర్లు కుంగడం దురదృష్టకరమని.. ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కూడా కోరుకుంటోందని తెలిపారు.

# ఎంపీ ఎన్నికలు..

## బీఆర్ఎస్ కీలక సమావేశాలు



హైదరాబాద్: **జర్నలిస్ట్ వార్త** అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలై ప్రతిపక్షంలోకి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టింది.

అనుకున్న దాని కంటే ముందే ఎంపీ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉండటంతో ఎన్నికలకు ద్వితీయ శ్రేణి నాయకత్వంతో పాటు క్యాడర్‌ను సంసిద్ధం చేసే పనిపై దృష్టిపెట్టంది.

కొత్త సంవత్సరంలో జనవరి 3 వ తేదీ నుంచి ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశాలను పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా నిర్వహించనుంది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఈ సన్నాహక సమావేశాలు జరగనున్నాయి. ఆయా నియోజకవర్గాల ముఖ్య నేతలు సమావేశాలకు హాజరవుతారు. ఈ సమావేశాల షెడ్యూల్‌ను పార్టీ శుక్రవారం ప్రకటించింది.

3వ తేదీన ఆదిలాబాద్ 4న కరీంనగర్, 5 చేవెళ్ల, 6 పెద్దపల్లి, 7 నిజామాబాద్, 8 జహీరాబాద్, 9 ఖమ్మం,10 వరంగల్,11 మహబూబాబాద్, 12 భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాలు, సంక్రాంతి అనంతరం 16న నల్గొండ, 17న నాగర్ కర్నూలు, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్, 20న మల్కాజ్‌గిరి, 21న సికింద్రాబాద్ నియోజకవర్గాల సమావేశాలు జరుగుతాయి.పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశాల్లో గులాబీ నేతలు చర్చించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడెక్కడ పొరపాట్లు జరిగాయో సమీక్షించుకొని ఆ తప్పులు మళ్లీ జరగకుండా ఎంపీ సీట్లు గెలుచుకునేందుకు అవలంబించాల్సిన కార్యాచరణను నిర్ణయించనున్నారు.

# అస్సాంలో కీలక పరిణామం..

## ఉల్ఫాతో కేంద్రం శాంతి ఒప్పందం



**అస్సాం, జర్నలిస్ట్ వార్త** ఈశాన్య రాష్ట్రం అస్సాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రానికి చెందిన సాయుధ వేర్పాటువాద సంస్థ 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం కేంద్రంతో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుంది.రాష్ట్రంలో శాంతి కోసం యూఎల్ఎఫ్ఏ, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. కేంద్రం హోంమంత్రి అమిత్ షా సమక్షంలో అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, యూఎల్ఎఫ్ఏ ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.దీంతో ఈశాన్య రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా జరుగుతున్న (తిరుగుబాటు చర్యలకు) హింసాకాండకు ముగింపు పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమ వలసలు, తెగలకు భూమి హక్కులు, అస్సాం అభివృద్ధి కోసం ఆర్థిక ప్యాకేజీ లాంటి సమస్యలు కొలిక్కి వచ్చే ఛాన్స్ ఉంది.

'కాగా వేర్పాటువాద సంస్థ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం' బంగ్లాదేశ్(ఒకప్పటి తూర్పు పాకిస్తాన్) నుంచి వచ్చిన వలసదారులకు వ్యతిరేకంగా, ప్రత్యేక అస్సాం డిమాండ్‌తో 1979లో ఏర్పడింది. తిరుగుబాటు పేరుతో ఆయుధాలను చేతపట్టిన ఆందోళనకారులు అనేక విధ్వంస చర్యలకు పాల్పడ్డారు. దీంతో దీన్ని కేంద్ర ప్రభుత్వం 1990లో నిషేధిత సంస్థగా ప్రకటించింది. అస్సాంలో ఉల్ఫా అత్యంత పురాతన తిరుగుబాటు దళంగా కొనసాగుతుంది.


# ఎగబడి చలాన్లు కడుతున్న వాహనదారులు

## రెండు రోజుల్లోనే రూ.8.44 కోట్ల ఆదాయం



హైదరాబాద్,డిసెంబర్ 29
వాహనదారులతో చలాన్లు కట్టించడానికి అధికారులు ఎన్నో తిప్పలు పడుతుంటారు. భయపెట్టినా, బతిమాలినా ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు చెల్లించడానికి మొగ్గు చూపరు. అయితే అధికారులు తీసుకున్న ఓ నిర్ణయంతో వాహనదారులు మాత్రం ఎగబడి చలాన్లు కడుతున్నారు. ఎంతలా అంటే.. ఏకంగా సర్వర్ హ్యాంగ్ అయ్యేంతలా. వివరాల్లోకి వెళితే.. తెలంగాణలో ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల చెల్లింపునకు భారీ రెస్పాన్స్ వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 9.61 లక్షల చలాన్లు వాహనదారుల ఇప్పటి వరకు చెల్లించారు. చలాన్ల ద్వారా రెండు రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.8.44 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. కేవలం హైదరాబాద్ పరిధిలోనే 3.54 లక్షల చలాన్ల చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. దీంతో ఒక్క హైదరాబాద్ పరిధిలో చలాన్లతో రూ. 2.62 కోట్ల ఆదాయం సమకూరింది. సైబరాబాద్ పరిధిలో 1.82లక్షల చలాన్ల చెల్లింపు జరగగా రూ.1.80 కోట్ల ఆదాయం వచ్చింది. రాచకొండ పరిధిలో 93 వేల చలాన్ల చెల్లింపు జరగగా.. రూ.76.79 లక్షల ఆదాయం వచ్చింది. చెల్లింపుల తాకిడితో తరచూ సర్వర్ హ్యాంగ్ అవుతోంది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూలు విషయంలో తెలంగాణ పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ చలాన్ల విషయంలో తెలంగాణ పోలీసులు భారీ డిస్కౌంట్ ఇచ్చారు. గతంలో ఇచ్చిన దాని కన్నా ఎక్కువ వెసులుబాటు కల్పించారు. మరోవైపు ఖమ్మంలోని ట్రాఫిక్ పోలీసులు వాహనాల చలానా డిస్కౌంట్లపై వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాన సెంటర్‌లలో చలాన్లపై ప్రభుత్వం ప్రకటించిన డిస్కౌంట్‌ల గురించి మైక్‌లోచెబుతూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. సెంటర్లలో వాహనదారులను ఆపి వారికి డిస్కౌంట్‌ల గురించి వివరిస్తూ వారితో చలనాలను కట్టిస్తున్నారు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు. ఇక, ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను డిస్కౌంట్‌తో కట్టే అవకాశం కల్పించారు. జనవరి 10వ తేదీ వరకు చలాన్లను ఆన్‌లైన్‌తో పాటుగా మీ సేవ కేంద్రాల్లో కూడా చెల్లించే వెలుసుబాటు ఇచ్చారు. టూ వీలర్స్, త్రీ వీలర్స్ వాహనాలపై 80 శాతం, ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్‌పై 60 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీ ఇచ్చింది.

# రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?




హైదరాబాద్, డిసెంబర్ 29
: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ స్కీం అర్హుల విషయంలో కొత్త నిబంధనలు తెస్తు న్నట్టు సమాచారం. రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా అందనుందా అనే చర్చ జరుగుతోంది. అలాగే, పెట్టుబడి సాయానికి పరిమితి విధించే దిశగా కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తోందా అనేది కూ డా ప్రశ్న. రైతుభరోసాకు రేషన్ కార్డును లింక్ చేసే దిశగా చర్యలు చేపట్టడమే అందుకు కారణం. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రవ ంలో భాగంగా 'గ్యారెంటీ' దరఖాస్తులకు రేషన్ కార్డు ప్రతిని జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దాని ప్రకారమే దరఖాస్తులో రేషన్ కార్డు నంబర్, రైతుభరోసా కాలమ్ ఉన్నాయి. దీన్ని బట్టే పెట్టుబడిసాయానికి, రేషన్ కార్డుకు లింక్ చేస్తారన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. సాధారణంగా ప్రతిసారి సీజన్‌కు ముందుకు కొత్త రైతులు ఎవరైనా
ఉంటే వారి నుంచి ఆయా ఏఈవోలు దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లను రైతుబంధు జాబితాలో చేర్చుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు కొత్త రైతుల ఎంపికను ప్రత్యేకంగా రేషన్ కార్డుతో సంబంధం ఉన్నటువంటి గ్యారెంటీల దరఖాస్తులో చేర్చింది. ఇది ఏ మేరకు సక్సెస్ అవు తుందో పరిశీలించాక ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిసింది. ఆహార భద్రత నిబం ధనల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు పొందాలంటే తడి భూమి 3.5 ఎకరాల వరకు, మెట్ట భూమి 7.5 ఎకరాల వరకు ఉండాలి. అంటే ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి గరిష్ఠంగా 7.5 ఎకరాల వరకు భూమి ఉంటుంది. దీంతో రైతుభరోసాకు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేస్తే 7.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు మాత్రమే పెట్టుబడి సాయానికి అర్హులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభు త్వం కూడా రేషన్‌కార్డు నిబంధనలకు కాస్త అటుఇటుగా భూ పరిమితి పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం రైతుబంధులో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, 1.52 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో 8 నుంచి 54 ఎకరాల వరకు సుమారు 3 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరి వద్ద 26 లక్షల ఎకరాల భూమి ఉన్నది. వీరికి సుమారు రూ.13 కోట్ల వరకు రైతుబంధు అందు తున్నది. అయితే 8 ఎకరాల్లోపు రైతుల్లోనూ రేషన్‌కార్డు లేని రైతులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు వారు రేషన్‌కార్డు లేకపోతే రైతుభరోసా ఇవ్వరా? అని ఆందోళన చెందుతున్నారు.
ప్పటికే సీఎం, మంత్రుల సంకేతాలు తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతుభరోసాలో భూ పరిమితికి మద్దతుగానే తన వైఖరిని వెల్లడించింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆ పార్టీ మంత్రి సీతక్క, సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతుభరోసా పరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద భూస్వాములకు, పాడుపడ్డ భూములకు రైతుబంధు ఇస్తున్నారని, దీన్ని కచ్చితంగా సవరిస్తామని స్పష్టం చేశారు. గ్యారెంటీల దరఖాస్తు ఆవిష్కరణ సందర్భంగానూ రైతుభరోసా పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించటంతో దీనిపై జోరుగా చర్చ జరుగుతున్నది. అయితే ఈ యాసంగి సీజన్‌కు నిబంధనల్లో మార్పులు చేర్పులకు సమయం లేకపోవటంతో ఈసారికి పాత పద్ధతిలోనే రైతుబంధు పంపిణీ చేస్తోంది.. వానకాలం సీజన్ నాటికి భారీ మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.7,500 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏటా రూ.15 వేల కోట్లు అవసరం అవుతుండగా, ఇక నుంచి రూ.22,500 కోట్లు అవసరం కానున్నాయి. అయితే ఇంత ఆర్థిక భారం మోయడం ప్రభుత్వానికి ఇబ్బందికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

## తెలంగాణలో కరోనా తాజా కేసుల ఎన్ని?

హైదరాబాద్ , డిసెంబర్ 29(?ః కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 తో కేసులు పెరుగు తుండటంతో యావత్తు దేశం అప్రమత్తమైన విషయం తెలిసిందే. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. మొన్నటి వరకు కరోనా కేసుల వివరాలతో కూడిన రోజువారీ బులిటిన్‌ను విడుదల చేసిన వైద్యారోగ్యశాఖ రెండు రో జులుగా బులిటిన్‌ను నిలిపివేసింది. రాష్ట్రవ్యాప్తంగా రోజూ 10 నుం చి 12 కేసులు నమోదయ్యా యి. అందులో 90 శాతం కేసులు గ్రేటర్ పరిధిలోవే. అనారోగ్యంతో ఉస్మానియా జనరల్ హాస్పిట ల్‌లో చేరిన ఐదుగురు రోగులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, వారిలో ఇద్దరు మృతిచెందారు. మరుసటి రోజు బులెటిన్‌ను నిలిపివేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో గురువారం ఒక్కరోజే 87 కేసులు నమోదై, రెండు మరణాలు సంభవించాయి. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కొవిడ్ తాజా కేసుల సమాచారం ఇవ్వకపోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఉత్తర భారతాన్ని కమ్మేసిన పొగమంచు



న్యూఢిల్లీ, డిసెంబర్29 దట్టమైన పొగమంచు ఉత్తర భారతాన్ని కప్పివేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌ను మరో రెండు రోజులపాటు దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 31 తర్వాత పొగ మంచు క్రమంగా తగ్గుతుందని వెల్లడించింది. దీంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో చలి వాతావరణం కొనసాగుతున్నది. చలిగాలుల ప్రభావం వల్ల వచ్చే జనవరి 4 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజుల పాటు ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## ఖైదీలకు సంతానోత్పత్తి హక్కుంది: ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ, డిసెంబర్ 29 తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పిం చాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరిం చింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ....శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మీరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానా న్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూ ర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవా లన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైదీ ఇప్పటికే 14 ఏళ్లుగా జైలులో ఉన్న విషయాన్నీ న్యాయమూర్తి ప్రస్తావించారు. పెరోల్ కోసం రూ.20 వేలకు వ్యక్తిగత బాండును సమర్పించడంతో పాటు ఒకరి పూచీకత్తు ఇవ్వాలని షరతు విధించారు.

## తెలంగాణ 'ప్రజాభవన్' ఘటనలో కొత్త కోణం




హైదరాబాద్, డిసెంబర్ 29 హైదరాబాద్ బేగంపేట లోని ప్రజాభవన్ వద్ద ఈ నెల 23న జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసులో.. ప్రధాన నిందితుడు సాహిల్‌ను తప్పించి మరొకరిని నింది తుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇందులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడిని ఎలా తప్పించారనే విషయం తాజాగా వెలుగు చూసింది. ప్రమాదం జరిగిన రోజున రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు.. ఘటనాస్థలం నుంచి సాహిల్‌ను కారులో పంజాగుట్ట ఠాణాకు తీసుకొ చ్చారు. కానిస్టేబుల్‌కు అప్పగించి, పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. ఈక్రమంలో నిందితుడు తప్పించుకొని, అప్పటికే బయటున్న కారులో ఇంటికి వెళ్లాడు. తమ డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా పురిగొల్పాడు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూశాక కూడా ఉన్నతాధికారులకు ఇన్‌స్పెక్టర్ అసలు విషయం చెప్పకుండా గోప్య త పాటించినట్టు తేలింది. నిందితుడు తప్పించుకొని ముంబయికి, అక్కడి నుంచి దుబాయ్ పారిపో యేందుకు సహకరించినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. దర్యాప్తును పక్కదారి పట్టించడంలో ఇన్‌స్పెక్టర్ కీలకంగా వ్యవహరించినట్టు పంజాగుట్ట ఠాణా సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు సేకరిం చారు. ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు గుర్తించాకనే.. ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసినట్టు స మాచారం. ఈవ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయమై ఆరా తీస్తున్నారు.

## ఇన్ చార్జ్‌ల మార్పుపై వైఎస్ఆర్‌సీపీ కసరత్తు

### జగన్ పిలుపుతో తాడేపల్లికి పలువురు ఎమ్మెల్యేలు

అమరావతి,డిసెంబర్29: వైఎస్ఆర్‌సీపీ ఇన్ చార్జ్‌ల మార్పుపై కసరత్తు కంటిన్యూ అవుతోంది. సీఎం జగన్ పిలుపుతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయానికి కొంతమంది ఎమ్మెల్యేలు వచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాష్‌లకు పిలుపు వచ్చింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై సీఎం జగన్ వారితో చర్చించారు. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇంచార్జీలను ఖరారు చేయనున్నారు. మరోవైపు సీఎం కార్యాలయానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా రావడం చర్చనీయాంసమైంది. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇంచార్జీల మార్పుపై సీఎంతో చర్చించనున్నారు బాలినేని. ఏపీలో మార్పులు చేర్పులతో వైసీపీ నేతలకు టెన్షన్ పట్టుకుంది. ఎవరి సీటుకు ఎసరు పడుతుందో తెలియని పరిస్థితితో ఆందోళనలో ఉన్నారు. లోపల అసంతృప్తి ఉన్నా సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా.. ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు.

## పెళ్ళై ఏడాది కాకముందే నాగశౌర్య వేరు కాపురం..

### షాకింగ్ విషయాలు చెప్పిన తల్లి



అబ్బాయిలు పెళ్ళికి ముందు ఎలా ఉన్నా పెళ్లి తరువాత మారతారు అనేది అందరికి తెల్సిన విషయమే. అత్తాకోడళ్ల మధ్య మగాడు ఇరుక్కున్నాడు అంటే అంతే సంగతులు. ఈ కాలం యువత ఎక్కువ అత్తామామలకు దూరంగా ఉండాలనే కోరుకుంటున్నారు. బంధాలు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అనేది పెద్దవారు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఇక తాజాగా హీరో నాగశౌర్య తల్లి ఉషా ముల్పూరి కూడా అదే విషయాన్ని చెప్పుకొచ్చింది. హీరో నాగశౌర్య ఇండస్ట్రీలో ఎంత ఫేమసో.. అతని తల్లి ఉష కూడా అంతే ఫేమస్. నిర్మాతగా ఆమె ఎన్నో మంచి సినిమాలను టాలీవుడ్ కు అందించింది. అంతేకాకుండా ఉషా ముల్పూరి పేరుతో ఒక రెస్టారెంట్ ను ఓపెన్ చేసి.. మంచి ఫుడ్ ను అందిస్తుంది. ఇక నాగశౌర్య గతేడాది పెళ్లి చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెల్సిందే. కర్ణాటకకు చెందిన ప్రముఖ ఇంటీరియర్ డిజైనర్ అనూష శెట్టిని ఆయన పెళ్లాడారు. బెంగళూరులోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌లో వీరి వివాహం ఘనంగా జరిగింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పెళ్లి తరువాత నాగశౌర్య వేరుకాపురం పెట్టాడని చెప్పి ఆమె షాక్ ఇచ్చింది
" అనూష ఎంతో మంచి అమ్మాయి. తను నాకు మూడేళ్ళ క్రితం నుంచే తెలుసు. శౌర్యకు పర్ఫెక్ట్ జోడీ. ఆమెను కోడలిగా కాకుండా కూతురిలా చూసుకుంటాను. తను కూడా మమల్ని మమ్మా, డాడీ అనే పిలుస్తుంది. నా పెద్ద కోడలు అమెరికాలో ఉంది. అక్కడే యాపిల్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అనూష ఇంటీరియర్ డిజైనర్. ఇంట్లో అన్ని పనులు చక్కబెట్టుకొని ఆఫీస్ కు వెళ్తుంది. ఎంతో మెచ్యూర్ ఉన్న అమ్మాయి. పెళ్ళైన కొన్నిరోజులకే వాళ్లు వేరు కాపురం పెట్టారు. ఇలా ఉండాలని పెళ్ళికి ముందే చెప్పుకున్నాం. దూరంగా ఉండి అప్పుడప్పుడు కలుసుకుంటేనే బాగుంటుంది. ఇది ఇప్పుడనుకున్నది కాదు.. పిల్లలు పుట్టినప్పుడు, పెరిగినప్పుడే అలా దూరం ఉండాలని అనుకున్నాం.. ఈ జనరేషన్ లో పిల్లలకు ఫ్రీడమ్ కావాలి. మా పిల్లలకు అలాగే ఇచ్చాం. ఇందులో అంతగా ఆలోచించడానికి ఏమి లేదు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కెసిఆర్

కోరుట్ల,డిసెంబర్29 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన పథకాలన్నింటినీ అమలు చేయాలని కోరారు.

## తిరుప్పావైతో భగవంతుడి సేవ !

శ్రీరంగం,డిసెంబర్29 ధనుర్మాసం అంతా సందడిగా సాగుతోంది. .మనం ఏర్పర్చుకున్న కర్మ బంధం అనేది ఒక దీపానికి పట్టిన మసి వలే మన అసలు స్థితిని గుర్తించ వీలులేనట్టుగా అంటి ఉంటుంది. మనకంటూ ఒక ఆనంద స్థితి ఉందని మరచిపోయాం. దాని వల్లే ఎన్నో క్లేశాలు పొందుతూ ఉన్నాం. భగవంతుడు మనల్ని తనంత ఆనంద స్థితికి చేర్చాలని అనుకుంటాడు. మనల్ని ఉద్ధరించడానికై భగవంతుడు ఎన్నోసార్లు అవతరించాడు. మనం ఉన్న ఈ కలియుగానికి భుజం భుజం రాసుకొనేంత చేరువలో ఉన్న ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడిగా వచ్చాడు. రామావతారంలో మాదిరిగాకాక తను కేవలం మానవుడిని అనే హద్దు అనేది లేకుండా శ్రీకృష్ణావతారంలోదేవుడిగానే వచ్చాడు . ఎన్నో లీలలు ప్రదర్శించాడు, ఎన్నో ఉపదేశాలు చేసాడు. మనల్ని బాగు చేద్దాం అని కొండంత ఆశతో వచ్చాడు, కానీ మనం మనమే తప్ప మనలో మార్పు అనేది లేదు. ఎండకు ఎండం. వానకు తడవం. గాలికి చెదరం. అట్లాంటి మన ప్రవృత్తికి విసిగి ఉన్న పరమాత్మని మనల్ని ఒక చోటికి చేర్చింది గోదాదేవి. సమస్త వేదాల సారం అని పిలవబడే తిరుప్పావైని భగవంతుణ్ణి చేరే మెట్ల మాదిరిగా అందించింది. ముప్పైపాటల తిరుప్పావైని ధనుర్మాస వ్రతంగా మనకు అందించింది. ఆమె పాడిన పాటల్లో గోపాలుడు ఉన్నాడు. ఆమె పాటలకు శ్రీరంగనాథుడే చలించి గోదాదేవిని తనవద్దకు రప్పించుకొని వివాహమాడాడు. మనకోసం తనను తానే సమర్పించుకుంది గోదాదేవి. ఆమెను స్వీకరించాడు అంటే, ఆమె మాటలని ఒప్పుకున్నట్లే కదా! ఆమె పాడిన పాటల్ని మనం పాడగలిగితే చాలు. తిరుప్పావై తమిళ సంప్రదాయంలో ఓ మహత్తర గ్రంథం. అందులో ఎన్నో భగవత్ విషయాలు దాగివున్నాయి.

## 14 రాష్ట్రాల మీదుగా భారత్ న్యాయ యాత్ర

### – 8న ఖరారుకానున్న రూట్ మ్యాప్



న్యూఢిల్లీ,డిసెంబర్ 29: దేశ ప్రజలను ఏకం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టబోతున్న భారత్ న్యాయ యాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరమవుతున్నాయి. ఇప్పటికే 14 రాష్ట్రాల మీదుగా 67 రోజుల పాటు యాత్ర చేయాలని నిర్ణయించగా.. దీనికి సంబంధించి ఎగ్జాక్ట్ రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యనేతల భేటీకి పిలుపునిచ్చింది. ఈ భేటీలో రూట్‌మ్యాప్ తోపాటు లోగో, పాటకు సంబంధించి కూడా నిర్ణయం తీసుకోనున్నారు. జనవరి 8న రూట్‌మ్యాప్, జనవరి 12న యాత్రకు సంబంధించిన ప్రత్యేక పాటను విడుదల చేస్తామని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటికే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర తీసుకొచ్చిన పాజిటివ్ వైబ్స్ ఇంకా కాంగ్రెస్ క్యాడర్‌లో కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. అయితే ఈ సారి దేశంలోని తూర్పు ప్రాంతం నుంచి పశ్చిమ ప్రాంతం వరకు భారత్ న్యాయ యాత్ర చేపట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు చేపడుతున్న ఈ యాత్ర మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20 వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మణిపూర్ నుంచి ముంబై వరకు మొత్తం 6 వేల 200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలను కలిసి మాట్లాడుతారు రాహుల్. మణిపూర్ నుంచి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర.. నాగాలాండ్, అసోం, మేఘాలయ, బెంగాల్, బిహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా సాగి మహారాష్ట్రకు చేరనుంది. ఈసారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర కొనసాగనుంది. అయితే గతంలో మాదిరిగా పూర్తిగా పాదయాత్ర కాకుండా.. ఈ సారి మధ్యమధ్యలో బస్సు యాత్ర కూడా ఉండనుంది.

# నూతన సంవత్సర వేడుకలు సంతోషాల నడుమ నిర్వహించుకోవాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలు అనేవి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాల నడుమ నిర్వహించుకోవాల్సిన వేడుకలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు. ఎలాంటి ఆవాంఛీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు ప్రకటన ద్వారా విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి గత సంవత్సరానికి వీడుకోలు చెబుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ వేడుకలు నిర్వహించుకుంటారు. కానీ ఈసారి వేడుకలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య జరగబోతున్నట్లు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు. కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాలు ఉపయోగించేందుకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా ఈ వేడుకల్లో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారికి ఇబ్బంది కల్పించేలా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవన్నారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని తెలిపారు. ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల ఆంక్షలను ఎవరైన అతిక్రమించి, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 8712685257 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి, వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని హామీ ఇచ్చారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# కోడెల శివరామ్ వేధింపులతోనే మా బిడ్డ ఆత్మహత్య

పట్నంబజారు: కోడెల శివరామ్ వేధింపులు భరించలేకే తమ బిడ్డ ఆత్మహత్య చేసుకున్నాడంటూ గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్లకు చెందిన మృతుడి తల్లి విలపిస్తున్నారు.మేడికొండూరు పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పేరేచర్లకు చెందిన కొల్లోజు ఫణీంద్రసాయి(22) నాలుగేళ్ల కిందట గుంటూరు నాజ్‌సెంటర్ డీమార్ట్‌లో గేట్ ఇన్‌చార్జిగా పనిలో చేరి సూపర్‌వైజర్‌గా ఎదిగాడు. కోడెల శివరామ్‌కు సంబంధించి వ్యక్తిగత పనులు కూడా చూస్తుండేవాడు. నగదుకు సంబంధించిన లావాదేవీలతో పాటు గుంటూరు, విజయవాడ ప్రాంతాల్లోని కన్‌స్ట్రక్షన్‌లకు చెందినవి కూడా చూస్తుంటాడు.కొంతకాలం కిందట ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సెల్ స్విచ్ఛాఫ్ చేసి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కంపెనీకి సంబంధించిన డబ్బులు తీసుకుని వెళ్లిపోయాడంటూ కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో డీమార్ట్ నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. ఆరోగ్యం కుదుటపడ్డాకవచ్చిన ఫణీంద్రసాయి.. రూ.2 లక్షలను తిరిగి ఇచ్చారని సాటి ఉద్యోగులు చెబుతున్నారు. అనంతరం పలు కారణాల రీత్యా ఫణీంద్ర అక్కడ ఉద్యోగం మానేశాడు. కొద్ది రోజుల తర్వాత యాజమాన్యం పిలిపించి తిరిగి ఉద్యోగంలో పెట్టుకుంది.ఈ నెల ప్రారంభంలో తిరిగి అనారోగ్యం తిరగబెట్టడంతో చికిత్స పొంది.. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో కోడెల శివరామ్ అనుచరుడైన నాయక్ నాలుగు రోజులుగా ఇంటికి వచ్చి ఫణీంద్రను భయభ్రాంతులకు గురిచేయడం ప్రారంభించాడు.

# ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా నగర పరిధిలోని ప్రజాపాలన కేంద్రాలను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ప్రజాపాలన కేంద్రాల పరిశీలనలో భాగంగా మున్సిపల్ స్టేడియం, దేశాయి పేట పరిధిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కేంద్రాల వద్ద బందోబస్తుతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. దరఖాస్తు చేసుకునేందుకు కేంద్రాల వద్దకు వచ్చిన దరఖాస్తుదారులతో కొంత సమయం పాటు ముచ్చటించారు. అర్హులైన వ్యక్తులు ఎవరైనా సరే ఈ పథకాలకి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పథకాలు వర్తించాలని, ఎక్కడ, ఎవ్వరూ ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వమే లబ్ధిని అందిస్తోందన్నారు. పథకాలు వర్తింప చేస్తామని మాయమాటలు చెప్పే దళారీల మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. పథకాల పేరుతో ఎవరైనా అమాయకపు ప్రజల్ని డబ్బులు అడిగేందుకు ప్రయత్నించిన యెడల సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 8712685257 నంబర్ కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వారి వెంట వరంగల్ ఏసిపి, స్థానిక పోలీస్ అధికారులు ఉన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- రాయపర్తి తహశీల్దార్ శ్రీనివాస్**




రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం అధికారిక ఆదేశానుసారం గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని తహశీల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని జెతురాం తండా, బురహాన్ పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో వారు పాల్గొన్నారు. అనంతరం అభయహస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పథకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతావత్ కిషన్ నాయక్, సుదూల దేవేందర్, ఉప సర్పంచ్ అనిల్, కార్యదర్శులు రాకేష్, అంబేద్కర్, ఏఈఓ హిమబిందు, అంగన్ వాడి సూపర్వైజర్ సత్యవతి, వివిధ శాఖల అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం

**- దరఖాస్తులు స్వీకరించిన కౌన్సిలర్ కొండేటి అనిత**




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 3వ, వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ హాజరైనారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు వార్డు పరిధిలోని లబ్దిదారుల దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం 4వ, వార్డులో మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల సమయం వరకు వార్డు కౌన్సిలర్ భూక్య సరిత శ్రీనివాస్ అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డుల వారీగా నిర్వహించిన వార్డుసభలకు టీమ్ లీడర్ గా వ్యవసాయ శాఖ అధికారి రాం నర్సయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా వార్డుసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి, దరఖాస్తుల స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, నాయకులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనులకు వెళుతున్న కూలీలకు రోడ్డు ప్రమాదం

**- చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మహిళలు శుక్రవారం వ్యవసాయ పనుల కోసం కూలికి వెళుతున్న ఆటోను బస్సు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. వర్ధన్నపేట పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం ఇల్లంద గ్రామం నుంచి అంబేద్కర్ నగర్ గ్రామానికి కూలి పనుల కోసం వెళ్తుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం సంభవించిందని తెలిపారు.

జరిగిన ప్రమాదంలో సుమారు 15 మంది కూలీలు గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి 108 ద్వారా తరలించడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెంచీల పంపిణీ



తొర్రూర్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తొర్రూర్ మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం ఎన్నారై మౌనిక రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థం డెస్క్ బెంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులకు డిస్క్ బెంచీలు అందజేసి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా బెంచీలు బహుకరించిన మౌనిక రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐనవోలు ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఎంపీటీసీ రాజు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం

**- పాల్గొన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి**



పర్వతగిరి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పర్వతగిరి మండలం అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.


**నవంబర్‌లో 'మౌలికం' పురోగతి 7.8 %**

న్యూఢిల్లీ: ఎనిమిది పరిశ్రమల మౌలిక రంగం గ్రూప్ నవంబర్‌లో 7.8 శాతం పురోగతి సాధించింది. అధికారిక గణాంకాల ప్రకారం క్రూడ్ ఆయిల్, సిమెంట్ రంగాలు మినహా మిగిలిన అన్ని రంగాలు మంచి పనితీరును కనబరిచాయి.బొగ్గు, సహజ వాయువు, రిఫైనరీ ప్రొడక్టులు, ఎరువులు, స్టీల్, ఎలక్ట్రిసిటీ రంగాలూ ఈ గ్రూప్‌లో భాగంగా ఉన్నాయి. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ ఎనిమిది నెలల కాలంలో ఎనిమిది రంగాల పురోగతి 8.6 శాతం.

# సంపాదకీయం

## మారుతున్న రాజకీయ స్వరూపం !

ప్రశ్నించే గొంతులను వినిపించుకోకపోతే... ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్ధకమవుతుందని పాలకవర్గాలు గ్రహించలేక పోతున్నాయి. ఈ యేడది పరిస్థితులు,పాలకుల తీరును గమనిస్తే ఇది స్పష్టంగా గమనించ వచ్చు. కేంద్రంలోని బిజెపి కావచ్చు ...లేదా ఉభయతెలుగు రాష్ట్రాల్లోని పాలకులు కావచ్చు..దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీల పాలకులు కావచ్చు..పాలకులుగా ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోలేక పోయారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ మూల్యం చెల్లించుకున్నారు. తనకు తిరుగులేదని, జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతానని చెప్పి విర్రవీగి చతికిలపడ్డారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ..మళ్లీ మాదే అధికారం అని విర్రవీగిన కెసిఆర్ అహంకారంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. ఈ యేడాది చివరలో ఇదో అద్భుత చరిత్రగా మిగిలిపోతుంది. గత ఐదేళ్లలో ధరలు దాడి చేశాయి. ఆర్థిక వ్యవస్థ కుదేలయింది. నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. స్థూల దేశీయోత్పత్తి జిడిపి బాగా క్షీణించింది. దేశంలోని కార్పొరేట్లు... వ్యాపారులు, భూస్వాములు, బడా విదేశీ పెట్టుబడి దారులు మరింతగా బలపడ్డారు. అంతిమంగా సామాన్యులు బాగా బలహీనపడ్డారు. వీటిని చక్కదిద్దే ప్రయత్నాలు జరగడం లేదు. కేంద్రంలోని బిజెపి మరోమారు అధికారంకోసం అర్రులు చాస్తోంది. తెలంగాణ లో కనీసం పది పార్లమెంట్ సీట్లపై గురిపెట్టింది. మొన్నటి ఎన్నికల్లో కొంతమెరుగైన పరిస్థితిని గమనించి కావచ్చు... బిజెపిలో ఆశలు పుట్టాయి. అందుకే హైదరాబాద్ వచ్చిన అమిత్ షా ఇదే విషయం ఉద్బోధించి వెళ్లారు. ఆశపడడంలో తప్పులేదు. కానీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామా లేదా అన్న చర్చ చేయడం లేదు. తెలంగాణలో ప్రజాపాలనకు



తెరలేచింది. ప్రజలకు గొంతు విప్పే అవకాశం వచ్చింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం...ప్రజల్లో ఓ రకమైన భరోసా దక్కడం..గత పాలకుల పాపాలు బయటపడడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం దేశంలో వస్తున్న మార్పులను గమనించడం లేదు. ఎదుటి పార్టీలను అణచివేయడం...డబ్బులను పప్పుబెల్లాల్లా పందేరం చేయడంతో తన అధికార పీఠాన్ని పదిలం చేసుకోవచ్చున్న ధీమాతో రాజకీయాలు చేస్తున్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. షర్మిలను రంగంలోకి దింపడం ద్వారా పోయిన ప్రతిష్టను పొందాలని చూస్తోంది. ఇది సాధ్యమా కాదా అన్నది ముున్ముందు తేలనుంది. అయితే పాలకులు మాత్రం ప్రజలు సమస్యలు తమ ఎజెండాలో లేవన్న స్థిరాభిప్రాయంలో ఉన్నారు. ఇకపోతే మోడీని వ్యతిరేకించే శక్తులు ఏకం కావడం మొదలయ్యింది. ఏకపక్ష నిర్ణయాలతో మోడీ ప్రజాభిప్రాయాలను తుంగలో తొక్కుతున్నారు. ఇటీవల మూకుమ్మడిగా పార్లమెంటులో ఎంపిల సస్పెన్షన్ బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు పరాకాష్టగా చూడాలి. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర రాజకీయ ప్రయోజనాలు ఇచ్చిందనడానికి కర్నాటక, తెలంగాణ పరిణామాలు నిదర్శనంగా చూడాలి. ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనా విధానంపై చర్చకు అవకాశం ఇచ్చింది. ఇండియాకూటమిలో ఎన్ని లుకలుకలు ఉన్నా కాంగ్రెస్ కేంద్రంగా విపక్షాలు కలసి వెళ్లని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో ఎక్కడో ఒకచోట ప్రశ్నించే తత్వం రావాలి. కేంద్రంలోని బిజెపిని ఢీకొనేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయ శక్తులు సమాయత్తమవుతున్నాయి. అయితే పాలనలో ఉన్న వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ.. కేవలం మోడీవైపు వేలెత్తి చూపుతున్నాయి. దీనిని కూడా ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. నిజానికి స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి.. బిహార్‌లో బిజెపి ప్రభుత్వాన్ని వదిలించుకుని మహాకూటమి సర్కార్ ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ వ్యవహారశైలి కూడా పెద్దగా ఆశాజనకంగా లేదు.

ఢిల్లీలో బిజెపి ఉధృతిని అడ్డుకుని పంజాబ్,ఢిల్లీల్లో పాగా వేసిన అరవింద్ కేజ్రీవాల్ మరోవైపు సవాల్ చేస్తున్నా..ఆయన అనుచరులు కూడా పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చి కేసీఆర్ కూడా బిజెపిపై సవాళ్లు విసిరి చతికిల పడ్డారు. రాజకీయంగా చూస్తే, గడచిపోతున్న సంవత్సరం అంతా మోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీకి పెద్ద విజయాలనే అందించింది. తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లో సాధించిన విజయాలే 2024లో జరిగే ఎన్నికల్లో బిజెపి తిరిగి జాతీయ స్థాయిలో అధికారం చేజిక్కించు కుంటుందన్న ధీమాలో బిజెపి నేతలు ఉన్నారు. అందుకే బిజెపి తన పూర్తి దృష్టిని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రీకరించింది. ప్రతిపక్షాలు నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపితో హోరాహోరీగా పోరాడు తున్నాయి. అయినా పెద్దగా విజయం సాధించడం లేదు. 2024 నాటికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో తలపడేందుకు సన్నద్ధం కాగలుగుతుందని తహతహలాడుతోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ బిజెపి ఎందుకో దేశంలోని సామాన్యులను నేటికీ దరిచేర్చుకోవడం లేదు. ప్రధాన సమస్యలపై స్పందిం చడం లేదు. ఆర్థిక సమస్యలను,ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. 2024 ఎన్నికలకు జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక పక్షాలు ఏ రూపంలో వస్తాయన్నదానికి స్పష్టత లేదు. సిబిఐ,ఈడీలతో పాటు అనేక వ్యవస్థల్నీ బిజెపి పెద్ద ఎత్తున ఉపయోగిం చుకుని ప్రత్యర్థుల్ని నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలు పెరిగాయి. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఇతర నేతలపైనే 95 శాతం పైగా సిబిఐ కేసులున్నాయి. ఇకపోతే ఏడాది చివరలో మరోమారు కరోనాకొత్త వేరియంట్ భయపెడుతోంది. ఇప్పటికీ దీనిపీడ విరగడ అయ్యిందన్న ధీమా రావడంలేదు. ఈ కారణంగా 2023 సంవత్సం ప్రజలకు ఎలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వదిలిపెట్టి పాలకులు, పార్టీలో ఎన్నికల్లో గెలవడమెలా...అన్న విషయంలో వ్యూహకర్తలతో మంతనాలు చేస్తున్నారు. ఈ తరహా రాజకీయాలు పోనంతవరకు దేశం బాగుపడదిన గుర్తించాలి.

# అమరావతి ఆందోళనలకు కాలం చెల్లు

**నాలుగున్నరేళ్లుగా పోరాడినా ఫలితం సున్నా - బిజెపిపై ప్రజల్లో సన్నగిల్లిన ఆశలు**




అమరావతి,డిసెంబ్29రాజధాని రైతుల ఆందోళనలను పట్టించుకోకుండా గత ఐదేళ్లుగా జగన్ పాలన సాగింది. మందడం, తుళ్లూరు,వెలగపూడిలో దీక్షలు కొనసాగినా..పట్టించుకోలేదు. అలాగని రాజధాని కూడా రాలేదు. విశాఖకు రాజధాని మార్చాలని అనుకున్నా లీగల్ సమస్యల కారణంగా అదీ ముందుకు సాగలేదు. ఇక మరో రెండుమూడు నెలల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటికిప్పుడు రాజధాని అన్నది ఇక సమస్యే కాదు. పెనుమాక, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం, రాయపూడి, నేలపాడు, పెదపరిమి, తాడికొండ అడ్డరోడ్డు, 14వ మైలులో రైతులు గత నాలుగున్నరేళ్లుగా ధర్నాలు, ఆందోళనలు చేశారు. మిగతా రాజధాని గ్రామాల్లోనూ రైతుల ఆందోళనలు కొనసాగాయి. అమరావతి విషయమై వైసీపీ, తెలుగుదేశం పార్టీల మధ్య పోరాటం సాగింది. జనసేన – బీజేపీ లు కూడా అమరావతికి మద్దతు తెలిపాయి. రాజధానిని తరలించకుండా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పెద్దలు అడ్డుకుంటారని రాష్ట్ర ప్రజలు గంపెడాశతో ఉన్నా...సాకారం కాలేదు. బిజెపి కూడా కట్టె విరగకుండా, పాము చావకుండా అన్న పద్దతిలో కాలయాపన చేసింది. రాజధాని మార్పు అనివార్యం అని చ ఎప్పినా..మూడు రాజధానులని మాటమార్చినా ఏదీ సాకారం కాలేదు. రాజధాని ఊసులేకుండానే నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం తనపని తాను చేసుకుంటూ పోయింది. మూడురాజధానులపై ముక్కుసూటిగా వ్యవహరించినా ఫలించలేదు. అమరావతి అంటే చంద్రబాబు భూ కుంభకోణం అన్న రీతిలో వ్యవహారం సాగించారు. ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలనుకున్న భారతీయ జనతా పార్టీకి అమరావతి కలిసివచ్చే అంశమే అయినా ..అది రాష్ట్ర వ్యవహారమని తేల్చేసి చేతులెత్తేసింది. దీంతో పోరాడే అవకాశాన్ని కోల్పోయింది. అమరావతి తరలింపును అడ్డుకోగలిగితే బీజేపీకి ప్రజల ఆదరణ దక్కేది. రాజధాని రైతులు మాత్రమే కాదు, ఇతర ప్రాంతాలవారు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బీజేపీ పెద్దలు కట్టడి చేయాలని ఆశించినా సాకాం కాలేదు. అయితే బీజేపీ నాయకులు ఈ దిశగా నిర్దుష్ట కార్యాచరణ ప్రకటించకపోవడం పట్ల ప్రజల్లో కూడా ఆ పార్టీపై నమ్మకాలు సన్నగిల్లాయి. ఇప్పటికే రెండు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి వచ్చిన జనసేనాని పవన్ కల్యాణ్ అక్కడ బీజేపీ పెద్దలతో ఏమి మాట్లాడారో తెలియదు. మొత్తంమీద అంది వచ్చిన అవకాశాన్ని బీజేపీ నాయకులు చేజార్చుకుంటున్నారన్న భావన మాత్రం రాష్ట్రంలో విస్తృతంగా వ్యాపించింది. రాజధాని తరలింపు విషయంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయినట్లుగానే కనిపించినా..అదికూడా సాకారం కాలేదు. విశాఖలో కార్యాలయాల తరలింపు ప్రక్రియ కూడా కుదరలేదు. దీంతో జనసేన బీజేపీ చేతులు కలిపినా ఒరిగేది ఏమీ ఉండబోదని తేలింది. రాష్ట్రంలో బీజేపీ బలపడకపోగా ఆ పార్టీతో చేయి కలిపినందుకు జనసేన కూడా ఉన్న బలాన్ని కోల్పోవచ్చు. ఇప్పటికే ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా జారుకున్నారు. జగన్ విషయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా మనసులో ఏముందో మాత్రం తెలియడం లేదు. రాజధాని తరలింపునకు ఈ ఇరువురు పెద్దల ఆమోదం ఉందన్నట్టుగా వైసీపీ నాయకులు హడావిడి చేస్తూ వచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులలో జనసేన ,బీజేపీ చేతులు కలిపినంత మాత్రాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఢీ కొనలేరన్న అభిప్రాయం కూడా ఉంది. అమరావతి తరలింపు అంశాన్ని ఆధారంగా చేసుకుని ప్రజల్లో మళ్లీ బలపడాలని తెలుగుదేశం పావులు కదుపుతోంది. వచ్చే ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా దూసుకు పోవాలనుకుంటోంది. ఈ మేరకు ప్రజాచైతన్య యాత్రలతో బాబు సహా టిడిపి నేతలు పోరాడుతున్నారు. అయితే అమరావతి ప్రాంతం తప్ప మరెక్కడా రాజధాని మార్పుపై పెద్దగా ఆందోళనలు కనింపించడం లేదు. జగన్‌కు ఇది కలసి వచ్చే అంశంగా చూడాలి. అమరావతిలో రాజధాని కోసం 33 వేల ఎకరాలతోపాటు గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం 600 ఎకరాల భూములిచ్చిన రైతులకు ఉన్న పళంగా నష్టపరిహారం చెల్లించే పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం లేదు. దీంతో రాజధాని వ్యవహారంలో పీటముడి పడింది. ఇటు అమరావతిలోనూ, అటు విశాఖలోనూ అభివృద్ధి జరిగే అవకాశం కూడా లేకుండా పోయిందు. జీవచ్ఛవంలా అమరావతి మిగిలిపోతుందని టిడిపి విమర్శలు చేస్తోంది. మొత్తంగా అమరావతి అన్నది ఇక భ్రమ మాత్రమే కాగలదు. ప్రభుత్వం మారితే..తప్ప దీనికి మళ్లీ ప్రాణప్తిష్ట జరగదు.

# ఖమ్మం రాజకీయాల్లో కాంగ్రెస్ హవా

**ఎంపి ఎన్నికల్లోనూ అనుకూలంగా పరిస్థితి - అడ్రస్ లేకుండా పోయిన బిఆర్ఎస్**



ఖమ్మం,డిసెంబర్29 ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు అంతా కాంగ్రెస్ హవా అని తేలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతోంది. జిల్లాలో గతంలో మాజీమంత్రి పువ్వాడ హవా కొనసాగిం చారు. తనకు తిరుగులేదని ధిక్కరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను పక్కన పెట్టారు. ఇప్పుడు ఇక పువ్వాడకు రాజకీయంగా ఎలాంటి పరపతి లేదనే చెప్పాలి. ఉమమడి జిల్లాలో ఇప్పుడు ముగ్గురు మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ బలంగా ఎదిగింది. ఇదంతా పువ్వాడ నిరంకుశ విధానాల కారణంగా జరిగిందన్నది అక్షరసత్యం.పార్లమెంటరీ పార్టీనేత నామా నాగేశ్వర రావు కూడా పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. గత ఎన్నికల్లో అన్నింటా బిఆర్ఎస్ విజయంతో పువ్వాడ బలం పెంచుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌కుమార్ ఒక్కరే గెలుపొందినప్పటికీ.. ఆ తర్వాత నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వైరా స్వతంత్ర ఎమ్మెల్యే, సత్తుపల్లి టీడీపీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ లో చేరడంతో జిల్లాలో బిఆర్ఎస్ బలం ఏడుకు చేరింది. దీంతో ఇక అన్ని ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులు లేరన్న ధోరణిలో పట్టు సాధించారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటును కూడా బిఆర్ఎస్ గెలుచుకోలేదు. దీంతో పార్లమెంట ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అడ్రస్ గల్లంతు కానుంది. దీని ప్రభావం పక్కనున్న మానుకోటపైనా పడనుంది. కాంగ్రెస్ నుంచి మరోమాఉ రేణుకాచౌదరి రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో బీజేపీ ప్రభావం చూపక పోయినప్పటికీ.. బలపడేందుకు ప్రయత్నాలు వేగిరం చేసింది. గతంలో అనేక పర్యాయాలు ప్రయత్నించినా ఆశించిన రీతిలో ఆ పార్టీ బలం పుంజు కోలేక పోయింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అయినా సత్తా చాటాలని చూస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ పరోక్షంగా, ప్రత్యక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో బిఆర్ఎస్ పార్టీ మరింత దెబ్బతిన్నది. కమ్యూనిస్టులు పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టినా.. అనుకున్న విధంగా రాణించలేకపో యాయి. అయితే కొత్తగూడెంలో సిపిఐ నేత కూనంనేని గెలవడంతో పాటు, సింగరేణి ఎన్నికల్లో సత్తా చాటడంతో ఆశలు చిగురించాయి. భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటూ బలం పెంచుకునే దిశగా సిపిఐ అడుగులు వేస్తోంది. గతంలో పంచాయతీ ఎన్నికల నుంచి మండల, జిల్లాపరిషత్, లోక్‌సభ ఎన్నికల వరకు టీఆర్ఎస్ వరుస విజయాలు సాధించింది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి ఒకరి తర్వాత ఒకరుగా కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్ డీలాపడ్డా తమ సత్తా కూడా చాటుతామని అనుకున్నారు. ఇప్పుడు వీరంతా తెరమరుగు అయ్యారు. వామపక్షాల విషయానికి వస్తే.. సీపీఎం, సీపీఐ, ఎన్డీ ప్రజాపోరాటాల్లో ముందున్నా.. ఎన్నికల్లో వెనుకబడ్డాయి. ప్రజాపోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవు తాయని సిపిఐ బలంగా నమ్మి ముందుకు సాగింది. కాంగ్రెస్‌తో పొత్తుకూడా కలసి వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధరలు మొదలు అనేక సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను చేసింది. తమకు అసెంబ్లీలో బలం లేకున్నా ప్రజల్లో మాత్రం విశ్వాసం చెక్కు చెదరలేదనినిరూపించుకుంది. సిపిఎం మాత్రం ఒంటిరి పోరుతో చతికిల పడింది.

# విజయ్ కాంత్ భౌతికకాయాన్ని సందర్శించిన దళపతి..

## విజయ్ పై చెప్పు విసిరిన వ్యక్తి

సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదాన్ని నింపి తిరిగిరాని లోకాలకు వెళ్లారు కెప్టెన్ విజయ్ కాంత్. అనారోగ్యం కారణంగా గతకొంతకాలంగా ఇబ్బందిపడుతున్న విజయ్ కాంత్ నిన్న కన్నుమూశారు.కెప్టెన్ విజయ్‌కాంత్ అంత్యక్రియలు ఈ సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నారు. ఆయన పార్టీ అయిన %ణవీణఖ% ఆఫీస్ ముందే అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. కానీ మెరీనా బీచ్‌లో %వీ+=%, జయలలిత మెమోరియల్ పక్కనే స్థలం ఇవ్వాలని విజయకాంత్ అభిమానులు, ఆయన పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే విజయ్ కాంత్ భౌతకకాయన్ని దర్శించుకున్నారు దళపతి విజయ్.

విజయ్ కాంత్ భౌతికకాయాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడు విజయ్ కాంత్. దళపతి విజయ్ రావడంతో భారీగా అభిమానులు ఎగబడ్డారు. విజయ్ విజయకాంత్ పార్థివదేహాన్ని దర్శించుకొని నివాళులు అర్పించారు. అలాగే విజయ్ కాంత కుటుంబసభ్యులను పరామర్శించారు. విజయ్ ఎమోషనల్ అవుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఇదిలా ఉంటే విజయ్ కాంత్ భౌతికకాయాన్ని దర్శించుకోడానికి వచ్చిన దళపతి విజయ్ పై



అభిమానులు ఎగబడ్డారు. విజయ్ ను చుట్టుముట్టి కదలకుండా చేశారు. సెక్యూరిటీ ఎంత ఆపినా అభిమానులు మాత్రం ఆగలేదు. విజయ్ ను చూసేందుకు ఆయనను తాకేందుకు ఎగబడ్డారు. ఇంతలో ఎవరో విజయ్ పై చెప్పు విసిరారు. అయితే అది విజయ్ కు తగల్లేదు. కొద్దిలో మిస్ అయ్యింది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో పై మీరూ ఓ లుక్కేయండి.

# న్యూ ఇయర్ వేడుకలపై మళ్లీ ఆంక్షలు

**తనిఖీలు తప్పవన్న ట్రాఫిక్ పోలీసులు**




హైదరాబాద్,డిసెంబర్29: కొత్త సంవత్సర వేడుకలపై ఈ యేడు కూడా ఆంక్షలు తప్పడం లేదు. కరోనాతో మళ్లీ ఆంక్షల హెచ్చరికలు మొదలయ్యాయి. దీంతో బహిరంగంగా పార్టీలకు అవకాశం లేదు. కరోనా జాగ్రత్తలు, ఆంక్షల మధ్య నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇకపోతే ఇప్పటికే డ్రగ్స్ పని పట్టే క్రమంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. న్యూ ఇయర్ రోజు కూడా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నగరవ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. మోతాదుకు మించి మద్యం సేవించి పట్టుబడితే.. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి 11 గంటల నుంచి జనవరి ఒకటో తేదీ 5 గంటల వరకు తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మద్యం తాగి పట్టుబడిన వారి వాహనాలు జప్తు చేయడంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కేసులకు సంబంధించిన వివరాలు పాస్‌పోర్ట్, వీసా, ఆధార్ కార్డుకు అనుసంధాని స్తామని.. దీనివల్ల వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతున్నా యన్నారు. ప్రజలందరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102



## దేవర నుంచి క్రేజీ అప్డేట్ అప్‌డేట్. . ఆ విషయంలో ట్రిపులార్ సక్సెస్ ఫార్ములా ఇంప్లిమెంట్..


యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఏప్రిల్‌లో ఆడియన్స్ ముందుకు రానుంది.అయితే ఈ ప్రమోషన్స్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్న మేకర్స్. ఆల్రెడీ సక్సెస్ అయిన ఓ ఫార్ములాను రీ ఇంప్టిమెంట్ చేసే ప్లాన్‌లో ఉంది. ట్రిపులార్ తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న తారక్ ప్రస్తుతం దేవర వర్క్‌లో బిజీగా ఉన్నారు.

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఏప్రిల్‌లో ఆడియన్స్ ముందుకు రానుంది. అయితే ఈ ప్రమోషన్స్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్న మేకర్స్. ఆల్రెడీ సక్సెస్ అయిన ఓ ఫార్ములాను రీ ఇంప్టిమెంట్ చేసే ప్లాన్‌లో ఉంది. ట్రిపులార్ తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న తారక్ ప్రస్తుతం దేవర వర్క్‌లో బిజీగా ఉన్నారు. ఆల్రెడీ రిలీజ్ డేట్ కూడా లాక్ అవ్వటంతో వీలైనంత త్వరగా ను ఫినిష్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రజెంట్ న్యూ ఇయర్ వెకేషన్‌కు వెళ్లిన జూనియర్, తిరిగి వచ్చిన వెంటనే షూటింగ్ రీస్టార్ట్ చేస్తారు.

షూటింగ్ విషయంలోనే కాదు రిలీజ్ విషయంలో కూడా ఇప్పటి నుంచే పక్కా ప్లాన్ రెడీ చేస్తోంది దేవర టీమ్. సంక్రాంతి కానుకగా టీజర్ రిలీజ్ చేయాలని ఫిక్స్ అయిన మేకర్స్, అప్పటి నుంచి వరుస అప్‌డేట్స్ ఇవ్వాలనుకుంటున్నారు. అంతేకాదు ట్రిపులార్ విషయంలో సక్సెస్ అయిన ఓ ఫార్ములాను దేవర విషయంలోనూ ఇంప్లిమెంట్ చేసే ఆలోచనలో ఉన్నారు.

ట్రిపులార్ ప్రమోషన్స్‌లో అందరికన్నా ఎక్కువ హైలెట్ అయ్యింది తారకే. వెళ్లిన ప్రతీ స్టేట్‌లోనూ అక్కడి లోకల్ లాంగ్వేజ్‌లో మాట్లాడుతూ ఆడియన్స్‌కు దగ్గరయ్యారు జూనియర్. ఆ ఇమేజ్‌ను దేవర విషయంలో కూడా క్యాష్ చేసుకోవాలనుకుంటోంది యూనిట్.

తారక్ సోలో హీరోగా చేస్తున్న తొలి పాన్ ఇండియా మూవీ కావటంతో ప్రమోషన్ యాక్టివిటీస్ అన్నీ తారక్ సెంట్రిక్‌గానే ప్లాన్ చేస్తున్నారు. అందుకే జనవరి నుంచే ప్రమోషన్స్ స్టార్ట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. మరి ఈ ప్లానింగ్ ఎంత వరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి.



## ఏప్రిల్ 1న కల్కి ట్రైలర్ విడుదల

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని 2024లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. రిలీజ్ డేట్‌పై రానున్నరోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది నాగ్ అశ్విన్ టీం. కాగా

ఐఐటీ బాంబే 23 కాన్వొకేషన్ హాల్‌లో నాగ్ అశ్విన్ చిట్ చాట్‌లో పాల్గొన్నాడు. ఈ సెషన్‌లో పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. ఈవెంట్‌లో ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కల్కి ట్రైలర్ వచ్చేది ఎప్పుడో క్లారిటీ ఇచ్చేశాడు. ఈ మూవీ ట్రైలర్‌ను 2024 ఏప్రిల్ 1న విడుదల చేయనున్నట్టు చెప్పాడు. అంటే ఇవాళ్టి నుంచి 93 రోజులన్నమాట. ఇంకేంటి మరి మరో మూడు నెలలు ఆగితే ట్రైలర్ రాబోతుందన్నమాట. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొనే , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో క్యూరియాసిటీని అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ సుమారు 500 కోట్లకుపైగా బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో నెట్టింట వ్యూస్ పంట పండిస్తున్నాయి. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ సంస్థ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకుంది. నెట్‌ప్లిక్స్ సీఈవో టెడ్‌సారండోస్ హీరో ప్రభాస్ అండ్ టీంతో కలిసి దిగిన సెల్ఫీని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. . కల్కి 2898 ఏడీ హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తగ్గకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో విజువల్స్ చెబుతున్నాయి.




## సెన్సార్ పూర్తి చేసుకున్న హనుమాన్

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' . భారతీయ ఇతిహాసాల్లోని

హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి సెన్సార్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.హనుమాన్ చిత్రం తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ సర్టిఫికేట్ ఇచ్చింది.

ఇక ఈ సినిమా నిడివి 2 గంటల 30 నిమిషాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా చూడటానికి 1.5 లక్షలకు పైగా అభిమానులు ఆసక్తికరంగా ఉన్నట్లు బుక్ మై షోలో వెల్లడించారు.

## నేడు మరోమారు తెరపైకి వెంకీ మూవీ

రవితేజ హీరోగా నటించిన 'వెంకీ' ప్రేక్షకుల్ని ఎంతగా అలరించిందో తెలిసిందే! 2004లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం మరోసారి వెండితెరపై సందడి చేయనుంది. శ్రీనువైట్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాటలు, డైలాగ్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్ ఇప్పటికీ ఎక్కడో ఓ చోట వింటూనే ఉంటాం. అంతగా పాపులర్ అయిన చిత్రమిది. ఇప్పుడీ కామెడీ థ్రిల్లర్ ఈ నెల 30న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శ్రీను వైట్ల ఓ వీడియో పోస్ట్ చేశారు. 'వెంకీ నాకెంతో ఇష్టమైన సినిమా. నా కెరీర్‌కు ప్రత్యేకమైనది కూడా. 2004లో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం రీ రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. ఆ సినిమా ఎప్పుడు గుర్తొచ్చినా నవ్వొస్తుంటుంది. దాని షూటింగ్ అంతా ఎంతో సరదాగా సాగింది. రవితేజ వల్లే సినిమా అంత బాగా వచ్చింది. ఆయన నాపై నమ్మకంతో సినిమా ఓకే చేశారు. యువత ఎదుర్కొనే



సవాళ్లు.. వారి భావోద్వేగాలతో తెరకెక్కిన 'వెంకీ' ఎవర్‌గ్రీన్ సినిమా.. అందులో బ్రహ్మానందం, ఏవీఎస్ పోషించిన పాత్రలకు ఎంతో ఆదరణ లభించింది. 2004లో వచ్చిన ఈ చిత్రం రీ రిలీజ్ టికెట్స్ బుకింగ్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. అందరికీ కృతజ్ఞతలు' అని వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం రవితేజ 'ఈగల్' చిత్రంలో నటిస్తున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ కథానాయికలు.

## హన్సిక..105 మినిట్స్

బబ్లీ బ్యూటీ హన్సిక ప్రధాన పాత్రలో స్కిన్ మాఫియా కథాంశంతో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ 'మై నేమ్ ఈజ్ శృతి'. ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి విజయాన్నే అందుకుంది. ఆ సినిమా సక్సెస్ తర్వాత మళ్లీ మరో వైవిధ్యభరిత సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు హన్సిక రెడీ అవుతోంది. ఆమె హీరోయిన్‌గా రాజు దుస్స దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '105 మినిట్స్' . తాజాగా ఈ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ చిత్రానికి బొమ్మ కె శివ నిర్మాత. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలో కూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సి÷డ్ లుక్‌తో కనిపిస్తోంది. ఈ మోషన్ పోస్టర్‌ను 'మంగళవారం' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదగా చిత్రయూనిట్ విడుదల చేసింది. శ్యాం సియస్ సంగీతాన్ని అందించారు. ఈ మోషన్ పోస్టర్ మూవీపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. హన్సిక ఇంతకుముందు ఎన్నడు కనిపించని గెటప్‌లో చాలా కొత్తగా కనిపిస్తోంది. హీరోయిన్ ఓరియంటెడ్ రోల్.. అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయడం హన్సికకి ఇదే మొదటిసారి. మాంక్ మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్టిబ్యూట్ చేస్తున్న ఈ సినిమా జనవరి 26న రిపబ్లిక్ డే స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

